# శిక్ష

## శ్రీమతి పూర్ణిమ

ఆఫీసు నుంచి వచ్చిన ప్రకాశం ఇంట్లో అడుగు పెట్టాడు.

బెడ్ రూమ్‌లో నుంచి భార్య కేకలు.. అరుపులు వినిపిస్తున్నాయి. ఇది మామూలే! భార్యకి కాస్త బి.పి. పెరిగివుంటుంది అనుకున్నాడు. అంతలోనే.. కూతురు ఏడుపు వినిపించింది ప్రకాశానికి! గుండె తగక్కుమంది... ఇద్దరు మగపిల్లల తర్వాత.. ఒక్కతే.. ఆడపిల్ల. అల్లారు ముద్దుగా చూసుకుంటున్నాడు. అలాంటి ముద్దులకూతురు ఏడుపు వినగానే.. విప్పుకుంటున్న బట్టలు.. తిరిగి అలాగే తొడుక్కొని.. గబగబా గదిలోకి పరిగెత్తాడు. కూతురు వరలక్ష్మి వెక్కి వెక్కి ఏడుస్తోంది.

''చెప్పు ఎవరో చెప్పు! చెప్పకపోతే నిన్ను నిలువునా నరికి.. పోగులు పెడతాను!'' అంటూ వరలక్ష్మి చెంపలు టపటపా వాయిస్తోంది... ప్రకాశం భార్య.

ప్రకాశం చూస్తూ.. చూస్తూ భరించలేకపోయాడు.

''ఆగు కాంతం! వరలక్ష్మి.. నీకళ్ళకి చిన్నపిల్లలా వుందా? ఈడొచ్చిన పిల్లని కొడతావా? సిగ్గులేదూ?'' అంటూ గదమాయించాడు ప్రకాశం.

''కొట్టడం కాదు! అడ్డంగా నరికేస్తాను!'' అంది కోపాన్ని ఆపుకుంటూ భార్య.

''ఇంతకీ ఏం జరిగింది?''

''ఏం జరగకూడదో.. అదే జరిగింది! చాలదా?''

''అదేదో చెప్పేడవరాదా?'' కూతుర్ని దగ్గరతీసుకొని కళ్ళు తుడుస్తున్నాడు ప్రకాశం.

''ఇక మనకి మిగిలింది ఏడుపే! మీ ముద్దుల కూతురు నెలతప్పింది!!'' అంటూ.. ఏడుపు ఆపుకుంటూ చెప్పింది.

ఆ మాటవిని ప్రకాశం.. ఒక్కసారి రాయిలా అవాక్కయిపోయాడు- కాస్త తేరుకొని ''పిచ్చి పిచ్చిగా వాగకు! నీకు బి.పీ.. బాగా పెరిగినట్టుంది'' కోపంగా కసిరాడు ప్రకాశం.

''ఏం జరిగిందో వింటే.. మీకూ పెరుగుతుంది బి.పీ! దానికి నెలతప్పింది. ఎవరూ.. ఏమిటీ అంటే 'నాకేం తెలీదు..' అంటోంది! అలాంటి దాన్ని నరకాలా? చంపాలా? ముద్దు పెట్టుకోవాలా మీరే చెప్పండి!!'' గదమాయించింది భార్య.

ఆ మాటలు విని క్షణంసేపు అలాగే వుండిపోయాడు ప్రకాశం. అది చూసి.. కూతురు వరలక్ష్మి కంగారుపడి ''నాన్నా!'' అంటూ.. తండ్రిని చుట్టుకుంది.

ప్రకాశం కూతుర్ని దగ్గరగా తీసుకొని ''కంగారు పడకమ్మా! నేను వున్నానుగా!'' అన్నాడు.

వరలక్ష్మి బావురుమంటూ.. తండ్రి గుండెల్లో తలదాచుకుంది.

''చేసిన పాపం ఎలాగూ చేసింది! ఎవరో ఏమిటో.. చెప్పి చావమనండి.'' విసుక్కుంది భార్య.

''పాపం చేసింది అదికాదు! మనం'' అన్నాడు ప్రకాశం కోపంగా. ''అవును! దాన్ని అలా అని నెత్తిన ఎక్కించుకోండి! మరో తొమ్మిది నెలల్లో పిల్లని కనియిస్తుంది! వూళ్ళో వాళ్ళంతా...'' అంటూ భార్య మాట పూర్తి కాకుండానే.. ''కాంతం!'' అని అరిచాడు ప్రకాశం. ఈ అరుపుకి.. గదంతా ప్రతిధ్వనించింది! ఇల్లంతా నిశబ్దం! ఎవరూ మాట్లాడలేదు.

''పాపం చేసింది మనం! మనం చేసిన పాపం.. మన పిల్లలకి తగుల్తుంది!'' మెల్లగా గొణిగాడు ప్రకాశం.

అదెవరికీ వినిపించలేదు. అర్థం కాలేదు!!

వరలక్ష్మిని తీసుకొని.. తన గదిలోకి వెళ్ళిపోయాడు ప్రకాశం. కూతుర్ని తన మంచం మీద పడుకోబెట్టి... కళ్ళు తుడిచి.. ''కాస్సేపడుకో అమ్మా!'' అన్నాడు.

''నిజంగా.. నాకేం తెలియదు నాన్నా! నీ మీద వొట్టు!''- వెక్కి వెక్కి ఏడుస్తూ.. అమాయకంగా చెప్పింది పదిహేను సంవత్సరాల వరలక్ష్మి.

''నాకు తెలుసమ్మా! నువ్వు నా బంగారు తల్లివి! పడుకో!'' అన్నాడు ప్రకాశం.

వరలక్ష్మి.. వెక్కి వెక్కి ఏడుస్తూ కళ్ళు మూసుకొని నిద్రపోడానికి ప్రయత్నిస్తోంది.

ప్రకాశం.. అలాగే మంచానికి చేరగిలపడ్డాడు. 'అవును! ఇది.. నేను చేసిన పాపం. నేను చేసిన పాపం...' అంటూ పదే పదే తనలో అనుకుంటున్నాడు ప్రకాశం.

• • •

పెళ్ళి మండపం దీపాలతో వెలిగిపోతోంది. పెళ్ళి బాజాలు... జోరుగా మోగిపోతున్నాయి. అంత మోతలో కూడా పిల్లలు, కొందరు పెద్దలూ కూడా ఆదమర్చి హాయిగా నిద్రపోతున్నారు. ఏమిటో.. అర్ధరాత్రి లగ్నాలు పెడితే ఇలాగే వుంటుంది అనుకున్నాడు ప్రకాశం.

ఏ అర్ధరాత్రి అయినా- ఆడవాళ్ళు మాత్రం... పట్టుచీరెలలో.. అష్ట మహాలక్ష్మిదేవీలు లాగా.. దిగి వచ్చిన దేవకాంతలు లాగా మెరిసిపోతున్నారు...

''బావా! ఎలా వుందీ పట్టుచీర?'' అంటూ.. ఓ భూలోక సుందరి.. ప్రకాశం దగ్గరికి వచ్చి అడిగింది-

ఆ అమ్మాయిని చూసి.. అలాగే దిగ్భ్రాంతుడై వుండిపోయాడు ప్రకాశం. ''ఎవరూ?''

''నేను బావా! నీ మరదల్ని!! అన్నపూర్ణని'' అంది ఆ అప్సరస.

అమాంతం ఆ అమ్మాయిని కౌగలించుకొని.. బుగ్గలు కసకస.. కొరికేయాలనుకున్నాడు ప్రకాశం.

అంతలో.. ప్రకాశం కాళ్ళకి దండంపెట్టి ''దీవించు బావా!'' అంది మరదలు అన్నపూర్ణ.

''పట్టుచీర ఎలావుంది బావా చెప్పవేం?'' మళ్ళీ అడిగింది మరదలు.

ప్రకాశం మామూలు ప్రపంచంలోకి వచ్చాడు. మరదల్ని దీవించాడు.

''హేమమాలినిలా వున్నావు.'' అన్నాడు-

అంతలో మూడు నెలల ఆడపిల్లతో కాంతం అక్కడికి వచ్చి-

''ఆ ఆ! అది హేమమాలిని! మీరు రాజ్‌కపూర్! ముహూర్తానికి వేళయింది. పిల్లని కాస్త పడుకోబెట్టండి!'' అంటూ చేతిలో పిల్లని ప్రకాశం చేతికిచ్చి గబగబా వెళ్ళిపోయింది.

ఆవెనుకనే ''అక్కా! నేనూ వస్తున్నా...'' అంటూ అక్క వెనుక అన్నపూర్ణ కూడా గబగబా వెళ్ళిపోయింది.

ప్రకాశం... కాస్సేపు అన్నపూర్ణ వెళ్ళినవైపే చూస్తూ నిలబడిపోయాడు.

ఆ పట్టుచీరలో అన్నపూర్ణ అందం చూసేసరికి ప్రకాశం మతిపోయింది.

''ఆడపిల్లా.. అరటిచెట్టు.. అంటే.. ఇదే కాబోలు! నిన్న మొన్నటిదాకా.. గౌన్లు వేసుకొనే అన్నపూర్ణ.. చీరకడితే ఎలా పెద్ద ఆరిందాలాగ అయిపోయిందో!'' అనుకున్నాడు ప్రకాశం.

''ఏరా! ప్రకాశం, చెల్లెలు పెళ్ళి జరుగుతూ వుంటే మగపెళ్ళివారిలా నిలుచున్నావేంటి? పెళ్ళి కాస్తసాయం చెయ్యరాదూ?'' అంటూ నవ్వుతూనే గదమాయించి వెళ్ళిపోయాడు ప్రకాశం మేనమామ.



ప్రకాశం... ఆయన మాటలు పట్టించుకోకుండా పాపని తీసుకొని తన గదిలోకి వెళ్ళి.. కూతుర్ని పడుకోబెట్టి జోకొట్టాడు. గదిలో ఎవరూ లేరు? ఇటు ఎవరూ రారు. ప్రకాశం మనసులో.. ఓ బ్రహ్మాండమయిన ఆలోచన వచ్చింది.

ఈ గదిలోకి.. అన్నపూర్ణని తెచ్చుకొని.. అంతటితో ఆగిపోయింది ఆలోచన. ఎందుకంటే- లోగడ ఒకసారి.. అన్నపూర్ణ పెద్దమనిషి అయిన కొత్తల్లో... మరదలు కదా అని సరసం ఆడుతూవుంటే.. కాంతం వచ్చి గట్టిగా కసిరింది- మెల్లగా పాఠం చెప్పింది!

"మరదలు అంటే.. కన్న కూతురులా చూడండి. మీ కూతురు వరలక్ష్మి ఎంతో.. అన్నపూర్ణ కూడా అంతే!" అంటూ.. రెండు నెలల వరలక్ష్మిని, ఈడొచ్చిన అన్నపూర్ణతో పోల్చింది. భద్రకాళిలా చూసింది.

అది గుర్తుకు రాగానే.. ప్రకాశం ఆలోచన చెదిరిపోయింది.

పాప నిద్రపోతోంది! ప్రకాశం మళ్ళా అదే ఆలోచనలోకి వెళ్ళిపోయాడు.. కడుపూ.. పురుడూ.. బాలింత అంటూ.. చాలారోజులుగా తనని.. ఎండగట్టేసింది కాంతం.

ఇక ఆగలేను.. నేను బుద్ధుణ్ణికాదు! ఉప్పూ, కారం తినే సామాన్య మానవుణ్ణి!

నన్ను నేను కంట్రోల్ చేసుకోలేను!

నాతరం కాదు! అనుకున్నాడు ప్రకాశం.

పెళ్ళి బాజాలు జోరుగా మోగుతున్నాయి- పాప పక్కన... నడుం వాల్చాడు ప్రకాశం. నిద్రరావడం లేదు! కళ్ళు మూసుకున్నా.. కళ్ళు విప్పినా అన్నపూర్ణ కనిపిస్తోంది.

పురిటికని పుట్టింటికి వెళ్ళి భార్య... ఏదో సాకు చెప్తూ మూడు నెలలు గడిపేసింది! ఇక ఆగలేక తానే వస్తే.. 'బోనస్ డబ్బులు ఏం చేశారు.. రాత్రి ఎన్నింటికి వస్తున్నారు..' అని ప్రాణాలు తీసింది. ఆ తర్వాత ఆడపడుచు పెళ్ళి అంటూ అత్తారింటికి చేరింది. సరే అ సెలవుపెట్టి ఇక్కడికి వస్తే... అదిగో అత్తగారు.. ఇదిగో మామగారు అని తప్పించుకు తిరిగింది. ముగ్గురు పిల్లలు పుట్టేసరికి ఈ ఆడవాళ్ళు ఎందుకు అలా అయిపోతారో... ముసలమ్మలాగ... అని తనలో తనే విసుక్కున్నాడు ప్రకాశం. పోనీ.. ఇద్దరు మగపిల్లలు ఉన్నారు కదా... చాల్లే అంటే... ఆడపిల్ల కావాలని వేధించుకు తిన్నది! ఆడపిల్ల పుట్టాకా ఇదీ వరస!

పోనీ.. తన మిత్రుడు సుందర్రావులాగా.. పెళ్ళాం పురిటికి వెళ్ళగానే... బయట ఏదో ఒక గడ్డితినాలంటే చచ్చేంత భయం! ఏం రోగాలు అంటుకుంటాయో.. ఏమో! అప్పటికీ ఓసారి తెగించి సుందర్రావుతో.. అలా బయటికి వెళ్ళాడు. తీరా అక్కడికి వెళ్ళాక- ఆపిల్ల ప్రకాశంతో అంది- 'ముందు సుందర్రావుకి ఇస్తా! తర్వాత నువ్వురా!' అని.

ఆమాటతో ప్రకాశం అభిమానం దెబ్బతిన్నది. ఛీఛీ.. అంటూ గబగబా బయటకు వచ్చేశాడు. ఆరోజు నుంచీ.. ఏదో శాపం పెట్టినట్టు ప్రకాశానికి పిల్లగాలే కరువయింది! అందువల్లనే కాబోలు.. అన్నపూర్ణని చూసి విలవిల లాడిపోతున్నాడు ప్రకాశం.

ఈ బెడ్‌రూమ్ ఎంతో బాగుంది. ఈ పెళ్ళి సందడిలో ఈగదికి ఎవరూ రారు. తన ముద్దుల కూతురు తన దగ్గర నిద్రపోతుంది కాబట్టి.. పాల సీసా కూడా ఇచ్చి మరీ వెళ్ళింది భార్య. తను కూడా ఈ పక్కకిరాదు. ఇంత మంచి అవకాశం మళ్ళీరాదు! కాబట్టి.. ఏదోవిధంగా అన్నపూర్ణతో ఆ ఒక్కక్షణం గడిపేస్తే.. బాగుంటుంది. అని నిర్ణయించుకున్నాడు.

ఆ క్షణంలో ప్రకాశానికి అందరూ తనలాంటి వెధవల్లాగనే కనిపించారు. కాలేజీకి వెళ్తున్న పిల్ల అన్నపూర్ణ! ఏమీ లేకుండా ఎలా వుంటుంది? ఈరోజుల్లో అంత పవిత్రంగా ఎవరుంటార్లే- ఈవిధంగా సాగుతున్న ప్రకాశం ఆలోచనలలో ఓ మెరుపు మెరిసింది! మంచం కిందవున్న తన బట్టల పెట్టి ముందుకులాగి.. బట్టలకింద వున్న రెండు మాత్రలు తీసి జేబులో వేసుకున్నాడు.

తలుపు దగ్గరగా వేసి మెల్లగా బయటకు వచ్చాడు.

మరదలు పిల్ల హుషారుగా.. పెళ్ళి పందిట్లో లేడిపిల్లలా చిందులు వేస్తోంది.

రెండు కూల్‌డ్రింకు సీసాలు తీసుకువచ్చి.. ఒక సీసాలో రెండు మాత్రలు వేశాడు. బాగా కలిపాడు.

వేటగాడిని వెతుక్కుంటూ వచ్చిన లేడిపిల్లలాగా.. అన్నపూర్ణ.. ప్రకాశం దగ్గరికి వచ్చి.. "బావా! బావా! దాహంగావుంది. ఒక సీసా నాకు ఇవ్వవూ" అంటూ.. ఒక సీసా తీసుకొని.. గబగబా తాగేసింది.

ప్రకాశం అలాగే నీరు అయిపోయాడు.. వెతకపోయిన తీర్థం ఎదురు రావడం అంటే ఇదేకాబోలు... అనుకున్నాడు.

అన్నపూర్ణ కళ్ళు తిరిగి కిందపడితే... ఎత్తుకొని తీసుకుపోవడానికి రెడీగా ఎదురు చూస్తున్నాడు ప్రకాశం.

పెళ్లి మండపం బాజాలమోత.. ఎవరి గోలలో వాళ్ళువున్నారు.

అంతలో అన్నపూర్ణ మెల్లగా తూలుతూ- "బావా! ఏమిటో కళ్ళు తిరుగుతున్నాయి..." అంటూ వచ్చింది.

"ప్రొద్దుట్నుంచీ.. తిరిగి తిరిగి.. పెళ్ళి పనులు చేస్తే.. కళ్ళు తిరగవూ? కాస్సేపు పడుకో..." అన్నాడు ప్రకాశం మరదల్ని తన గదివైపు తీసుకువెళ్తూ.

"ఇప్పుడా? తలంబ్రాలు చూడాలి! పెళ్లికొడుకుని ఆటపట్టించాలి" అంది అన్నపూర్ణ.

"అలాగే... తలంబ్రాలు వేళకి నిన్ను నిద్రలేపుతానుగా! రా.. పడుకో!"

"ఖచ్చితంగా లేపాలి!" అని అస్పష్టంగా అంటూనే మంచం మీద వాలిపోయింది.. అన్నపూర్ణ.

## శిల్పాశెట్టి నిరాశ



బాజీగర్, మేకిలాడి తూ అనాడి లాంటి హిట్ పిక్చర్స్‌లో నటించిన పొడుగుకాళ్ళ శిల్పాశెట్టికి ఈమధ్య చెప్పుకోదగ్గ హిట్ ఒక్కటీ లేదు. కారణం ఏంటని అడిగితే, ఇప్పటి హీరోయిన్స్ తెలివి మీరిపోయారు. ఎలాంటి ట్రిక్స్ ప్లేచేస్తే రోల్స్ సొంతమవుతాయో మాకంటే బాగా తెల్సు వాళ్ళకి. ఇక మాకేం అవకాశాలు వస్తాయి అంటూ వాపోయింది. అంటే ఒకప్పుడు తనకీ అవకాశాలు ఎలా సంపాదించుకోవాలో తెలుసన్నమాట.

## రామిరెడ్డితో ఇంటర్వ్యూ

స్పాట్‌పెట్టే రామిరెడ్డి ఈమధ్య ఓ స్పాట్‌లో కనిపిస్తే చకచకా మినీ ఇంటర్వ్యూ చేసేసుకున్నా!

రామిరెడ్డిగారూ! ఈమధ్య కనపడ్డంలేదు?

★ నేనేమైనా దోమనా, ఈగనా? ఇంతపెద్ద శాల్తీని పట్టుకుని కనపడ్డంలేదంటారేంటి!

బాప్‌రే! సరే! నేనడిగింది సినిమాల గురించండీ బాబు!

★ అదా! గ్యాప్ వచ్చిన మాట నిజమే! ఈమధ్య మళ్ళీ విజృంభిస్తున్నాను.


మీకిష్టమైన ఊరు?

★ హైదరాబాదే!

మీకిష్టమైన కర్రీ?

★ బ్రింజాల్, ఎగ్‌కర్రీ.

- విరాజి




ప్రకాశం.. మెల్లగా తలుపు లోపల గడియవేసి.. గబగబా పేంటు తీసేసి.. లుంగీ చుట్టుకున్నాడు.

అన్నపూర్ణ అప్పటికే.. పూర్తిగా మత్తులోకి వెళ్లిపోయింది. మంచంమీద పడుకున్న ముద్దుల కూతురు వరలక్ష్మిని.. కింద పడుకోబెట్టాడు.

అన్నపూర్ణని కుదిపిచూశాడు.. చలనంలేదు–

మెల్లగా అన్నపూర్ణ పట్టుచీరని భద్రంగా విప్పేశాడు.

నలగకుండా పట్టుచీరని పక్కన పెట్టాడు. జాకెట్ హుక్స్ కూడా తీసేశాడు. తెల్లగా మెరిసిపోతున్న లంగాని కూడా పక్కకి తొలగించాడు.

ఇక ఆగలేకపోయాడు ప్రకాశం! నరమాంసం మరిగిన పులి.. మనిషిని చూసి ఆగలేనట్లుగా.. స్త్రీ సుఖం తెలిసిన ముగ్గురు పిల్లల తండ్రి అయిన ప్రకాశం... ఆగలేకపోయాడు. పిచ్చి పిచ్చి వేషాలు అన్నీ వేశాడు. పాలుగారే అన్నపూర్ణ అందాలు జుర్రుకున్నాడు. అన్నపూర్ణ మత్తులోనే కాస్త కదిలింది. బాధగా మూలిగింది. ఆ సమయంలో అన్నపూర్ణ మాత్రం.. నరకం అనుభవించే వుండాలి– అని లంగామీద అయిన నెత్తురు మరకలే చెప్తాయి. తన పని అయి తర్వాత తాను చేసే పాపం తువ్వాలుతో తుడిస్తే పోతుంది. అనుకున్నాడు ప్రకాశం. కానీ.. ఇలా అవుతుందని అనుకోలేదు.

జాకెట్ హుక్స్ పెట్టి– లంగా సర్దేసి.. పట్టుచీర కట్టాలనుకున్నాడు. కానీ కుదరలేదు. అందుకే.. పట్టుచీర మడతపెట్టి.. నిండుగా కప్పేసి.. పసిపిల్ల వరలక్ష్మిని.. అన్నపూర్ణ పక్కనే పడుకోబెట్టి.. తలుపు దగ్గరగా వేసి.. పాలు తాగిన పిల్లిలా బయటకు వచ్చాడు.

అన్నపూర్ణ చూడాలని సరదాపడిన తలంబ్రాలు ఘట్టంలోకి వచ్చింది పెళ్ళి. ప్రకాశం మాత్రం... అన్నపూర్ణ తాగిన డ్రింకు సీసాని గోడచాటు నుంచి తీసి.. దూరంగా గోడవతలకి విసిరేశాడు.

ఇది జరిగిన రెండు నెలల తర్వాత– మామగారి ఇంటి నుంచి టెలిగ్రాం వచ్చింది... 'అన్నపూర్ణ చచ్చిపోయింది! వెంటనే బయలుదేరిరండి!!' అని.

ప్రకాశం.. కాంతం కూడా ఆవార్త విని అదిరిపోయారు. పెద్దపిల్లలిద్దరినీ పక్కింట్లో అప్పజెప్పి.. అయిదు నెలల వరలక్ష్మిని ఎత్తుకొని.. పుట్టింటికి బయలుదేరింది కాంతం.

ప్రకాశం రైల్లో కూర్చున్నాడేకానీ.. రైలు అతని గుండెల మీద నుంచి పోతున్నట్టుగానే వుంది.

అన్నపూర్ణ ఎలాచచ్చిపోయిందో.. తన గురించి ఏమి చెప్పిందో అని భయం.. కానీ అన్నపూర్ణ ఏం పుత్తరం రాయలేదు! పైగా ఆత్మహత్య కాదుట! ఎక్స్‌ప్రెస్‌కర్షన్‌కి పోయిందట! ట్రైన్‌లో అర్ధరాత్రి టాయిలెట్ తలుపు అనుకొని.. తలుపు తీసి పడిపోయిందని చెప్పారు వాళ్ళు.

ప్రకాశం అత్తవారింటికి వెళ్ళిన తర్వాత. ఆరోజు సాయంత్రం... రైల్వే పోలీసులు.. అన్నపూర్ణ శవం అంటూ.. ఒక మూట తెచ్చి.. తల్లి అన్నదమ్ములకు అందించారు.

'అమ్మాయి.. ముక్కముక్కలుగా చితికిపోయింది! ఏం చేస్తాం!!'' అన్నారు రైల్వేవాళ్ళు.

కనీసం కన్నకూతుర్ని ఆఖరిసారిగా చూసే అదృష్టం కూడా ఎవరికీ దక్కలేదు. పాపం! ఆ ఇంట్లోనే కాదు ఆ చుట్టుపక్కల వారంతా భోరున ఏడ్చారు. జరగవలసిన కర్మకాండలన్నీ జరిగిన తర్వాత భార్య కాంతంని పుట్టింట్లోనే వుంచేసి.. తన వూరికి వచ్చేశాడు ప్రకాశం. అతనికి సెలవులేదు. పైగా అక్కడ వుండలేకపోయాడు ప్రకాశం.

ఆమూడో రోజున ఆఫీసు అడ్రస్‌కి ప్రకాశానికి ఓ పుత్తరం వచ్చింది– అది.. చచ్చిపోవడానికి ముందు.. అన్నపూర్ణ రాసిన వుత్తరం–

''బావా! ఈ వుత్తరం నీకు అందేసరికి.. నేనీలోకంలో వుండను. నువ్వు పెళ్ళిలో ఆరోజు రాత్రి ఏది చెయ్యకూడదో అది చేశావ్. నేను నీలో మావాన్నని చూసుకున్నాను. నాన్న లేకపోయినా.. నువ్వున్నావు... నీ చెల్లెలు పెళ్ళిలాగా నా పెళ్ళి కూడా చేస్తావని భావించాను. కానీ– నన్ను తల్లిని చేస్తావని నేను భావించలేదు. ఎంతో పవిత్రంగా చూసుకున్న ఈ బంధం ఇలా మారడం భరించలేకపోయాను! భరించేంత ధైర్యం నాకు లేదు. అందుకే నా చావువల్ల ఎవరికీ అపకారం జరగకుండా వెళ్ళిపోతున్నాను. నువ్వు నాకో సహాయం చెయ్యాలి. ఇది నా ఆఖరికోరిక! ఇది నీ ముద్దుల కూతురు వరలక్ష్మి కోరిన కోర్కె అనుకొని.. ఈ వుత్తరం చించిపారేయ్! అంతే! అక్కని ప్రేమగా చూసుకో. సెలవు! నీ కూతురులాంటి అన్నపూర్ణ.''

''అనూ...'' అంటూ గట్టిగా అరిచాడు.

ఉలిక్కిపడి లేచింది వరలక్ష్మి.

పరిగెత్తుకు వచ్చింది కాంతం.

పదిహేను సంవత్సరాలు వెనక్కి వెళ్ళిన ప్రకాశం మళ్ళీ ఈ లోకంలోకి అడుగుపెట్టాడు. అది కలో.. నిజమో అర్థంకాని అయోమయ స్థితిలో వెర్రి చూపులు చూశాడు.

కన్నకూతురు గురించే.. భర్త ఇలా అయిపోయాడు అనుకుంది భార్య కాంతం. ధారాపాతంగా కళ్ళలో నుంచి నీళ్ళు కారుస్తున్న భర్తని చూసి.. కరిగిపోయింది.

''ఏమండీ! మీరే ఇలా నీరయిపోతే... మాకు దిక్కెవరు చెప్పండి'' అంది.

''ఈపాపం! నేను చేసిన పాపం కాంతం'' అన్నాడు అస్పష్టంగా. చాలాసేపు అలాగే కూర్చున్నాడు. కళ్ళలో నీళ్ళు ఇంకిపోయిన తర్వాత– లేచాడు.

''కాంతం! వరలక్ష్మిని లేడీ డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్తాను. నువ్వేం కంగారుపడకు! దానికేం తెలీదు. అమాయకురాలు! ఎవరో దుర్మార్గుడు... ఈపని చేశాడు. పోనీలే... వాడి పాపాన వాడే పోతాడు'' అంటూ ప్రకాశం.. వరలక్ష్మిని తీసుకొని.. లేడీ డాక్టర్ దగ్గరకు బయలుదేరాడు.

నిజమే! వాడి పాపాన వాడే పోతాడు! పాపానికి తగిన శిక్ష విధించేవాడు పైన వున్నాడుకదా!

★